బస్ భవన్‌కు తరలిన ఆర్టీసీ సిబ్బంది



కూకట్‌పల్లి డిపో నుంచి తరలుతున్న ఆర్టీసీ సిబ్బంది

మూసాపేట: ఆర్టీసీని పరిరక్షించాలని, కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జేఏసీ ఆధ్వర్యంలో బస్ భవన్‌కు కూకట్‌పల్లి నుంచి సోమవారం తరలి వెళ్లారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నిర్లక్ష్యం వీడాలన్నారు.

ముగిసిన సీఎం వాలీబాల్ పోటీలు



విజేతకు కప్పు అందజేస్తున్న బండి రమేష్, శేరి సతీష్‌రెడ్డి తదితరులు

కూకట్‌పల్లి: కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డులో జరిగిన తెలంగాణ సీఎం వాలీబాల్ టోర్నమెంట్ సోమవారం ముగిసింది. తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాలకు చెందిన వాలీబాల్ క్రీడాకారులు, ఆర్మీకి చెందిన క్రీడాకారులు సైతం ఈ పోటీల్లో పాల్గొన్నారు. మూడు రోజుల పాటు హోరాహోరీగా జరిగిన ఈ పోటీల్లో వైజాగ్ జట్టు ప్రథమ బహుమతి సాధించింది. కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రమేష్ ముఖ్య అతిథిగా హాజరై బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శేరి సతీష్ రెడ్డి పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారం



నల్లోల రాజేందర్



అస్లాం సోఫీ

ఓల్డ్ బోయిన్‌పల్లి: బోయిన్‌పల్లి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ వ్యవసాయ కూరగాయల మార్కెట్ కమిటీలో సభ్యులుగా చోటు దక్కడం అదృష్టంగా భావిస్తున్నామని కాంగ్రెస్ నాయకులు నల్లోల రాజేందర్, అస్లాం సోఫీ అన్నారు. ప్రభుత్వం మార్కెట్ యార్డ్‌కు నూతన కమిటీని ప్రకటించింది. ఇందులో చైరన్, వైస్ చైర్మన్‌తో పాటు 16 మంది సభ్యులను నామినేట్ చేసిందని, అందులో తమ పేర్లు ఉన్నాయన్నారు. సోమవారం మార్కెట్‌లో ప్రమాణ స్వీకారం చేశారు.

సన్మానం



కృష్ణ దంపతులను సన్మానిస్తున్న సత్యనారాయణ తదితరులు

మోతీనగర్: ప్రతి ఉద్యోగికి విరమణ, బదిలీ సర్వ సాధారణమని దేవాదాయ ధర్మ దాయ శాఖ ప్రసన్న వేంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ మాజీ అధ్యక్షులు వీఎస్‌వీ సత్యనారాయణ అన్నారు. మూసాపేట డివిజన్ పాండురంగనగర్‌లోని ఆలయ కార్యనిర్వాహణాధికారి జీఏకే కృష్ణ ఈ నెల 31న ఉద్యోగ విరమణ చేయనున్నారు. సోమవారం జీఏకే కృష్ణ దంపతులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ మాజీ సభ్యులు రేవతి, సత్యనారాయణ, ఆలయ సిబ్బంది సర్వేశ్వర్, సోమయ్య, లక్ష్మణశాస్త్రి, వెంకటేశ్వరచార్యులు, అనిల్‌కుమార్ ఆచార్యులు, సనత్‌చారి తదితరులు పాల్గొన్నారు.

చర్యలు తీసుకోవాలని వినతి

కూకట్‌పల్లి: జర్నలిస్టుల విలువలు దిగజార్చే విధంగా వ్యవహరిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని సోమవారం కూకట్‌పల్లి ప్రెస్ క్లబ్ ప్రతినిధి బృందం తహసీల్దార్‌కు విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు కేపీహెచ్‌బీ కాలనీలోని తహసీల్దార్ స్వామి నాయక్‌కి వినతిపత్రం అందజేశారు. జర్నలిస్టుల పేరు చెప్పి బెదిరింపులకు పాల్పడుతున్న వారికి కొందరు రెవెన్యూ సిబ్బంది వత్తాసు పలుకుతున్నారని ఫిర్యాదు చేశారు. నానాటికి దిగజారిపోతున్న జర్నలిస్టుల విలువలను కాపాడటంలో మండల మెజిస్ట్రేట్‌గా తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశామన్నారు. ఇందుకు స్పందించిన తహసీల్దార్ స్వామి నాయక్ జర్నలిస్టుల సంఘాలు తీసుకున్న నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అక్రమార్కులకు వత్తాసు పలుకుతున్న తమ సిబ్బందిపై విచారణ చేపట్టి తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో గడ్డమీది బాలరాజు, దయాసాగర్, నిమ్మల శ్రీనివాస్, కూకట్‌పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎంఏ కరీం, జర్నలిస్టుల సంఘం నాయకులు లక్ష్మణ్, దామోదర్ రెడ్డి, మాణిక్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, గంగరాజు, చంద్ర, సదా మహేష్, నాగరాజు, హరిబాబు, సాగర్ రెడ్డి, హరి, పవన్, సోమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమస్యల వలయంలో ఎల్‌ఐజీ

ఫతేనగర్ డివిజన్ పరిధిలోని భరత్‌నగర్‌లో ఎల్‌ఐజీ(లో ఇన్‌కమ్ గ్రూప్) వాసుల కష్టాలు వర్ణణాతీతం. రోడ్లు బాగలేక, మురుగునీటి సరఫరా, దోమల బెడద ఇలా పలు సమస్యలతో నిత్యం సతమతమవుతున్నారు. పలుమార్లు ఉన్నతాధికారుల దృష్టికి, ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లినా తమ కష్టాలు తీరటం లేదని వారు వాపోతున్నారు. నెలలు, సంవత్సరాల తరబడి సమస్యలు జఠిలంగా ఉన్నా పట్టించుకునే నాథుడే లేడు. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు స్పందించి తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నారు.

– మూసాపేట



బీఎస్ఎన్ఎల్ క్వార్టర్స్ వద్ద చెత్తా చెదారం, నిర్మాణ వ్యర్థాలు

- అధ్వాన రోడ్లు.. మురుగుతో తిప్పలు
- అధికారులకు విన్నవించినా ఫలితం శూన్యం
- అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా బీఎస్ఎన్ఎల్ క్వార్టర్స్

అధ్వానంగా అంతర్గత రోడ్లు

ఎల్‌ఐజీలో మొత్తం 600 ఇళ్లు ఉంటాయి. వీటిలో సీనియర్ సిటిజన్ పార్కు సమీపంలో అతికొద్ది ఇళ్లు ఉండి ఆరు రోడ్లు ఇళ్ల మధ్యలో ఉంటాయి. కొన్ని సంవత్సరాల నుంచి రోడ్లు అధ్వానంగా ఉండటంతో రాకపోకలకు ఇబ్బందులు తప్పడం లేదు. రోడ్లకు కనీసం మరమ్మతులు కూడా చేయడం లేదు. అభివృద్ధి పేరిట ఇష్టానుసారంగా తవ్వి మళ్లీ రోడ్లను నిర్మించ లేదు. కొన్ని చోట్ల స్థానికులే వీలు చూసి రోడ్లకు తాత్కాలికంగా ప్యాచ్ వర్కు పనులు చేసుకున్నారు. చిన్నపాటి వర్షం వచ్చినా, నల్లా నీళ్లు బయటకు వదిలినా రోడ్లపై నీరు నిలుస్తుంది.

అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా బీఎస్ఎన్ఎల్ క్వార్టర్స్

ఎల్‌ఐజీలకు ఆనుకుని బీఎస్ఎన్ఎల్ క్వార్టర్స్ ఉన్నాయి. కొన్ని సంవత్సరాలుగా వృథాగా పడి వుండటంతో ఆ భవనాలన్నీ పూర్తిగా ధ్వంసమై శిథిలావస్థకు చేరుకున్నాయి. వాటిని ఆసరాగా చేసుకొని మందుబాబులు రాత్రి 7 దాటిందంటే మద్యం తాగుతూ గుంపులు, గుంపులుగా ఉండటంతో కాలనీ వాసులు ఆందోళన చెందుతున్నారు. మద్యం బాటిళ్లు రోడ్డుకు ఇరువైపులా, శిథిల భవనాల్లో వేస్తున్నారు. పోలీస్ సిబ్బంది నిత్యం పెట్రోలింగ్ చేయాలని స్థానికులు వేడుకుంటున్నారు.

పేరుకుపోతున్న చెత్తా చెదారం

బీఎస్ఎన్ఎల్ క్వార్టర్స్ శిథిలావస్థకు చేరడంతో వాటి ముందు చెత్తా చెదారం పేరుకుపోతు డంపింగ్ యార్డును తలపిస్తోంది. రోజుల తరబడి చెత్తను తరలించకపోవటంతో దుర్వాసన వస్తుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి భవన నిర్మాణ వ్యర్థాలను తీసుకువచ్చి అక్కడే వేస్తున్నారు. దీంతో కుప్పలు తెప్పలుగా భవన నిర్మాణ వ్యర్థాలు పేరుకుపోతున్నాయి. దోమలు స్వైర్యవిహారం చేస్తూ స్థానికులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. ఇదే ప్రాంతంలో డెంగీతో ఒక చిన్నారి మృతి చెందిన సంఘటన తెలిసిందే. కనీసం ఫాగింగ్ కూడా సరిగ్గా చేయకపోవటంతో దోమలు వ్యాపించి చిన్నారి మృతి చెందిందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా యంత్రాంగం స్పందించి సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నారు.





అధ్వానంగా ఉన్న ఎల్‌ఐజీ ప్రాంతంలోని అంతర్గత రోడ్లు

దోమల నివారణకు చర్యలు తీసుకోవాలి



డ్రోన్ సహాయంతో పిచికారీ చేయించిన కార్పొరేటర్ శ్రీనివాసరావు తదితరులు

ఆల్విన్‌కాలనీ: దోమల నివారణకు అధికారులు చర్యలు తీసుకోవాలని హైదర్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు అధికారులకు సూచించారు. హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని హెచ్ఎంటీ శాతవాహన కాలనీలో అధికారులతో కలిసి సోమవారం పర్యటించారు. కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు చెరువులోని గుర్రపుడెక్కతో పెరుగుతున్న దోమల నివారణకు డ్రోన్‌తో చెరువులో స్ప్రే చేసి ఆయిల్ సీడ్ బాల్స్ వేశారు. ప్రతి రెండు రోజులకు ఒక్కసారైగా ఫాగింగ్ జరిగేలా చూడాలని అధికారులకు సూచించారు. కాలనీలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తామన్నారు. కార్యక్రమంలో ఇరిగేషన్ ఏఈ లక్ష్మీనారాయణ, ఏఈ రాజీవ్, ఎస్ఆర్‌పీ సత్యనారాయణ, ఎంటమాలజీ నరసింహ, సిబ్బంది, వీధి లైట్లు సుధాకర్, కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

అనాథాశ్రమానికి బెడ్లు అందజేత



ఆశ్రమంలో వెంకట్రావు తదితరులు

మోతీనగర్: అనాథలు, అభాగ్యులతో పాటు వయోవృద్ధులకు సేవ చేస్తే భగవంతునికి సేవ చేయటంతో సమానమని తెలంగాణ కాపు సేవా సమితి ఉప కార్యదర్శి లయన్ కేల వెంకట్రావు అన్నారు. సోమవారం నగరంలోని ఏఐజీ హాస్పిటల్ సౌజన్యంతో సుమారు 80 బెడ్లను ఆశ్రమానికి అందజేశారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ.. ఏదైనా అవసరాన్ని ఎదుటివారు మనకు తెలియజేయటం కంటే వారి అవసరాన్ని ముందుగానే గుర్తించి సహకారం అందిస్తే వారు పొందే ఆనందం అంతా ఇంతా కాదని అన్నారు. ఆశ్రమానికి బెడ్లు అందజేసిన ఏఐజీ హాస్పిటల్ యాజమాన్యానికి వెంకట్రావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

చికిత్స పూర్తయ్యే వరకు సమతుల్య ఆహారం తీసుకోవాలి



మాట్లాడుతున్న తెలంగాణ జాయింట్ డైరెక్టర్ టీబీ డాక్టర్ రాజేశం

బాలానగర్: టీబీ నిర్ధారణ జరిగితే చికిత్స పూర్తి అయ్యేంత వరకు సమతుల్య ఆహారం తీసుకోవాలని తెలంగాణ జాయింట్ డైరెక్టర్ టీబీ డాక్టర్ రాజేశం అన్నారు. సోమవారం బాలానగర్ హెచ్ఏఎల్‌లోని ఉద్యోగులకు క్షయ వ్యాధిగ్రస్తుల గుర్తింపు కార్యక్రమంలో భాగంగా వైద్య శిబిరం నిర్వహించారు. 80 మంది ఉద్యోగులకు స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించగా.. ఇద్దరు వ్యక్తులకు టీబీ సోకినట్లు గుర్తించారు. మరో రెండు రోజుల పాటు వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ శ్రీదేవి, బాలానగర్ ఆరోగ్యం కేంద్రం వైద్యులు వినోద్, సిబ్బంది మోహన్‌దాస్, హెచ్ఏఎల్ ఉద్యోగులు పాల్గొన్నారు.

పనులను త్వరగా పూర్తి చేయాలి

ఎంపీ ఈటల రాజేందర్



పనులను పరిశీలిస్తున్న ఎంపీ ఈటల రాజేందర్

కుత్బుల్లాపూర్: జాతీయ రహదారి 44 అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. సోమవారం కొంపల్లి మున్సిపాలిటీ పరిధి ఎస్ఎస్ఆర్ గార్డెన్ నుంచి బొల్లారం చౌరస్తా వరకు క్షేత్ర స్థాయిలో హైవే ప్రాజెక్ట్ ఇన్‌చార్జి రాఘవేంద్ర, ట్రాఫిక్ సీఐ నాగరాజుతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్ ఎదుట నెల రోజులుగా పనులు ఆశించిన మేర జరగడం లేదని, దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. పనులను వేగవంతం చేయని పక్షంలో వచ్చే నెలలో జరిగే పార్లమెంట్ సమావేశాల్లో ఈ సమస్యను లేవనెత్తి కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి దృష్టికి తీసుకెళ్తానని హెచ్చరించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు విక్రమ్‌రెడ్డి, రాజిరెడ్డి, భరత సింహారెడ్డి, జనార్ధన్ రెడ్డి, మోహన్ రెడ్డి, సరితారావు, పట్టణ అధ్యక్షుడు సతీష్‌సాగర్, అసెంబ్లీ కో కన్వీనర్ శివాజీ రాజు, మాధురి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

దుండిగల్: ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కృషి చేయాలని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు సూచించారు. నిజాంపేట్ కార్పొరేషన్ కౌన్సిల్ సభ్యుల పదవీ కాలం ముగియడంతో శంభీపూర్ కార్యాలయంలో సోమవారం ఆయనను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పదవులు లేకపోయినా ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలని సూచించారు. మనం చేసిన పనిని ప్రజలు చిరస్థాయిగా గుర్తించుకుంటారని తెలిపారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, నేతలు పాల్గొన్నారు.

ఓర్వలేకనే ప్రభుత్వంపై విమర్శలు

కుత్బుల్లాపూర్: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేకనే ప్రతిపక్ష పార్టీలు ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నాయని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నేత కూన శ్రీశైలంగౌడ్ అన్నారు. అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు అందేలా చర్యలు తీసుకోవాలని సోమవారం జిల్లా కలెక్టర్ గౌతమ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ పాలనలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపుల్లో అవకతవకలు జరిగాయని, అవి మరలా పునరావృతం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. కాంగ్రెస్ పాలనలో నిరుపేదలు ప్రభుత్వ పథకాల లబ్ధి పొందుతున్నారని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, ఆత్మీయ భరోసా పథకాలను అందజేయాలని కోరారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ బొంగునూరి ప్రభాకర్‌రెడ్డి, కౌన్సిలర్ రాము గౌడ్, యాదిరెడ్డి, ముత్యం రెడ్డి, దేవేందర్, మల్లేష్ యాదవ్, పరశురాములు గౌడ్, ధర్మారెడ్డి, బుచ్చిరెడ్డి, బండి శ్రీనివాస్‌గౌడ్, శ్రీను, కృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న కూన శ్రీశైలంగౌడ్, కాంగ్రెస్ నాయకులు

వయోపరిమితి పెంపు ఆలోచన విరమించుకోవాలి

జేఎన్‌టీయూహెచ్ జేఏసీ చైర్మన్ భిక్షపతి

కూకట్‌పల్లి: తెలంగాణ రాష్ట్ర వర్సిటీల్లో వయోపరిమితి 60 నుంచి 65 సంవత్సరాలకు పెంచే ఆలోచనను రాష్ట్ర ప్రభుత్వం విరమించుకోవాలని జేఎన్‌టీయూహెచ్ జేఏసీ చైర్మన్ డాక్టర్ బొట్ల భిక్షపతి కోరారు. సోమవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వర్సిటీల్లో ఒక ప్రొఫెసర్ పొందే నెల జీతంతో నలుగురు కొత్త అసిస్టెంట్ ప్రొఫెసర్లకు ఉద్యోగాలు కల్పించి నెల నెలా జీతాలు ఇవ్వవచ్చన్నారు. ప్రస్తుతం మెజార్టీ సీనియర్ ప్రొఫెసర్లు యూనివర్సిటీ అడ్మినిస్ట్రేషన్ పదవులకే పరిమితమై ఇటు బోధన చేయడానికి, అటు పరిశోధనలు, ప్రాజెక్టులు చేయటానికి సమయం లేక విద్యా వ్యవస్థ రోజు రోజుకు దిగజారుతుందన్నారు. రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీలు నిధుల లేమితో, నిరుద్యోగ సమస్యలతో విలవిలలాడుతూ యూనివర్సిటీలు పునరావాస కేంద్రాలుగా తలపిస్తున్నాయన్నారు. రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీల్లో శాశ్వత అధ్యాపకుల నియామకాలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. సమావేశంలో వైస్ చైర్మన్ అంబటి తేజ, రాష్ట్ర అధ్యక్షులు బల్గర్ సందీప్, వర్కింగ్ ప్రెసిడెంట్ దాస్యం విక్రాంత్, యూనివర్సిటీ అధ్యక్షులు ఆదిమల్ల పవన్‌కుమార్, జనరల్ సెక్రటరీలు వేణు, ప్రణయ్‌కుమార్, వైస్ ప్రెసిడెంట్లు టి. తేజ, సుకుమార్, హర్ష, వర్కింగ్ ప్రెసిడెంట్ అభిరాం, జాయింట్ సెక్రటరీలు నయన్, రాము, సిద్ధార్థ్, సెక్రటరీలు లోకేష్ కుమార్, శివాజీ, సోషల్ మీడియా ఇన్‌చార్జ్‌లు సాయి భరవి, శ్రవణ్, కోఆర్డినేటర్ కార్తిక్ శర్మ, ముసద్దిక్, విద్యార్థులు దుర్గ ప్రసాద్ పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న జేఏసీ చైర్మన్ భిక్షపతి

బీజేవైఎం ఆధ్వర్యంలో రాజ్యాంగ రక్షణ ర్యాలీ



ర్యాలీలో పాల్గొన్న బీజేవైఎం, బీజేపీ నాయకులు.

ఆల్విన్‌కాలనీ: భారత సంవిధాన్ దివాస్ సందర్భంగా బీజేవైఎం ఆధ్వర్యంలో సోమవారం ర్యాలీ నిర్వహించారు. సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ నేతృత్వంలో అసెంబ్లీ కన్వీనర్ రామకృష్ణ ఆధ్వర్యంలో జిల్లా ఇన్‌చార్జి సురేంద్ర శర్మతో కలిసి రాజ్యాంగ రక్షణ ర్యాలీ కొనసాగింది. మహంకాళి నగర్‌లోని అంబేడ్కర్ చౌరస్తాలో విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఎల్లమ్మబండ, ఆల్విన్‌కాలనీల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ మాట్లాడుతూ.. అంబేడ్కర్ ఆశించిన ప్రజాస్వామ్యాన్ని సాధించటమే లక్ష్యంగా ప్రధాని కృషి చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో ఒక్కంటి దయాకర్, ప్రియాంక, కోమలి నాయక్, రామకృష్ణ, హరిప్రసాద్, సందీప్, సాయి, రవీందర్‌రావు, నరేందర్ రెడ్డి, రామరాజు, కేశవరావు, నర్సింగ్‌యాదవ్, ఎత్తరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అనుమతిలేని పాఠశాలకు సీల్



సీలు వేస్తున్న ఎంఈఓ రామకృష్ణ

నిజాంపేట్: బాచుపల్లిలో అనుమతి లేని పాఠశాలకు ఎంఈఓ నోటీసులు జారీ చేసి సోమవారం సీలు వేశారు. బాచుపల్లిలో ప్రగతినగర్ కమాన్ వైపు రోడ్డులో రెడ్డి ల్యాబ్స్ ఎదురుగా ఏర్పాటు చేసిన అర్‌స్టా లుమినా స్కూల్ కొద్ది రోజులుగా అడ్మిషన్లు ప్రారంభించింది. విషయం తెలుసుకున్న ఎంఈఓ రామకృష్ణ సోమవారం పాఠశాలను సందర్శించారు. పాఠశాలకు ఎటువంటి అనుమతులు లేవని గుర్తించి నోటీసులు జారీ చేశారు. ప్రభుత్వ అనుమతులు వచ్చే వరకు ఎలాంటి అడ్మిషన్లు తీసుకోవద్దని, ప్రచారం సైతం చేయవద్దని నోటీసులు జారీ చేసి పాఠశాలకు సీలు వేశారు. ఒక వేళ నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

అభివృద్ధిలో కుత్బుల్లాపూర్ ఆదర్శం



అయోధ్య నగర్‌లో సీసీ రోడ్డు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వివేకానంద్, కార్పొరేటర్ తారాచంద్రారెడ్డి

కుత్బుల్లాపూర్: పదేళ్ల కాలంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం అభివృద్ధికి చిరునామాగా మారిందని ఎమ్మెల్యే వివేకానంద్ అన్నారు. జీడిమెట్ల డివిజన్ అయోధ్యనగర్‌లో రూ.72 లక్షలతో పూర్తి చేసిన సీసీ రోడ్డు ను సోమవారం ఆయన కార్పొరేటర్ చెరుకుపల్లి తారాచంద్రారెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మౌలిక వసతులను మెరుగు పరిచేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. అదేవిధంగా బీఆర్ఎస్ యువజన నాయకుడు దొంతిరి కార్తీక్ రెడ్డి జ్ఞాపకార్థం రూపొందించిన కేలండర్‌ను క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే ఆవిష్కరించారు. కార్యక్రమంలో భరతసింహారెడ్డి, యేసు, రాజు, దుర్గయ్య, అంజయ్య, వీరేశం, సత్యనారాయణ, సింహాద్రి, మాజీ కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

నిధులు విడుదల చేయకుంటే తిరుగుబాటే..

- కాంగ్రెస్ పాలనలో కుంటుబడిన అభివృద్ధి
- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు
- అధికారులతో కలిసి 14 శ్మశాన వాటికల పరిశీలన



చత్రిగడ్డ దగ్గర గ్రేవ్‌యార్డ్‌లో అసంపూర్తి పనులను అధికారులకు చూపిస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు



గౌడ, మాలాబస్తీలో అధికారులతో అభివృద్ధిపై చర్చిస్తున్న..

ఓల్డ్ బోయిన్‌పల్లి: శ్మశాన వాటికల అభివృద్ధికి నిధులు మంజూరు చేయకపోతే ప్రభుత్వంపై తిరుగుబాటు తప్పదని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హెచ్చరించారు. గత బీఆర్ఎస్ పాలనలో శ్మశాన వాటికలను అభివృద్ధి చేశామని, మరికొన్నింటికి టెండర్లు పిలిచినా కాంగ్రెస్ పాలనలో నిధులు మంజూరు కాకపోవడంతో సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్, జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్‌లోని 14 శ్మశాన వాటికలను పరిశీలించారు. హిందూ, ముస్లిం, క్రిస్టియన్ శ్మశాన వాటికల్లో తాగునీరు, వాటర్ ట్యాంకులు, ప్రహరీ నిర్మాణం, వీధి దీపాలు, రోడ్లు, టాయిలెట్స్ తదితర వాటిని ఏర్పాటు చేయాలని ఆయా కమిటీలు ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అభివృద్ధి విషయాలను అధికారుల దృష్టికి తీసుకెళ్తే.. నిధులు లేవని చెప్పడం హాస్యాస్పదమన్నారు. డివిజన్‌లో 18 గ్రేవ్ యార్డులు ఉన్నప్పటికీ కేసీఆర్ పాలనలో కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశామన్నారు. మిగిలిన పనులకు కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తే అభివృద్ధి జరుగుతుందన్నారు. 14 నెలల నుంచి ప్రభుత్వం డ్రైనేజీకి రూ. 50 వేలు ఇవ్వలేని పరిస్థితి ఉందన్నారు. వెంటనే పెండింగ్‌లో ఉన్న గ్రేవ్‌యార్డులను అభివృద్ధి చేసేందుకు నిధులు మంజూరు చేయాలని కోరారు. 10 సంవత్సరాల పాలనలో గ్రేవ్‌యార్డులు రోడ్లు, కమ్యూనిటీహాల్, డ్రైనేజీలు, తాగునీటి వ్యవస్థను మెరుగు పరిచామని గుర్తు చేశారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఈఈ గోవర్ధన్ గౌడ్, ఏఈ ఆశా, వాటర్ వర్క్స్ మేనేజర్ తేజ, వర్క్ ఇన్‌స్పెక్టర్ శ్రీకాంత్, నాయకులు ఇర్ఫాన్, మేకల హరినాథ్, కర్రె జంగయ్య, సయ్యద్ ఏజాజ్, మక్కాల సత్యనారాయణ, బాల్‌రాజు, బుర్రి యాదగిరి, పిట్ల రాజు, రాజుగౌడ్, గడ్డం నర్సింగ్‌రావు, మట్టి శ్రీను, ఖాదీర్, మక్కాల అశోక్, నర్సింగ్‌రావు, నాగేష్, శ్రీనివాస్‌రెడ్డి, అరుణ్, శేఖర్‌గౌడ్, మీరాజ్, మల్లేష్‌యాదవ్, పోచయ్య, ఐలేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

కృతజ్ఞతలు తెలిపిన కాలనీ వాసులు

కూకట్‌పల్లి: ఎమ్మెల్యే కృష్ణారావును కేపీహెచ్‌బీ ఫేజ్ 1, 2 రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే సూచనతో గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నేతాజీ పార్కును ప్రారంభించడంతో ఎమ్మెల్యేకు జ్ఞాపికను అందజేసి సన్మానించారు. కార్యక్రమంలో అధ్యక్షులు కె. రాజిరెడ్డి, నాయకులు కె. నరసింహారెడ్డి, టి. సాంబయ్య, శ్రీకాంత్ రెడ్డి, శ్రీబుచ్చి రెడ్డి, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆలయంలో ప్రత్యేక పూజలు

కూకట్‌పల్లి: కేపీహెచ్‌బీ కాలనీలోని చక్రాదిష్టాన కామాక్షీ సమేత ఏకాంబరేశ్వర స్వామి ఆలయంలో శివ స్వాముల దీక్షల సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. నెల రోజుల పాటు జరిగే అన్న సమారాధన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పగుడాల బాబూరావు, నాయకులు పులి మురళి, వట్టి ఉపేందర్‌రెడ్డి, పాతూరి గోపి, నాగిరెడ్డి, గోపి స్వామి, ప్రవీణ్ పంతులు, వేణు పంతులు, రామకృష్ణ పంతులు తదితరులు పాల్గొన్నారు.